గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీలు నెం.717/2007

తీర్పు:

1. Iవ అదనపు సెషన్సు న్యాయమూర్తి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్, ఎస్.సి.నెం.575/2004లో తేది.04-05-2005లో చెప్పిన తీర్పుకు వ్యతిరేకంగా అప్పీలుదారుడు- నిందితుడు ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

2. ప్రాసిక్యూషన్ కేసు ఈ క్రింది విధముగా ఉంది:-

సంఘటనకు ఆరు సంవత్సరముల ముందు, నిందితుని పెళ్లి మృతురాలు కల్పనతో జరిగినది. పెళ్లి సమయములో, ఆమె తల్లి పి.డబ్ల్యు-1 కి కట్నం నిమిత్తం రూ.50,000/- ఇచ్చినది నిందితుడు మరియు మృతురాలికి ఒక కుమారుడు జన్మించాడు. పెళ్లి నాటి నుండి, చిన్నపాటి కుటుంబ సమస్యల కారణంగా, నిందితుడు మృతురాలిని వేధించుచుండెను. మూడు సార్లు పంచాయితీలు జరిగాయి, మరియు మృతురాలిని వేదించ వద్దని పెద్దలు నిందితుని మందలించారు. కానీ, అతని వైఖరిలో మార్పు రాలేదు. 03-08-2004న, మృతురాలు, ఆమె తల్లి పి.డబ్ల్యు-1కు నిందితుడు తనను కొట్టినట్లు మరియు ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలియ పర్చెను. కూకట్ పల్లిలోని ఆల్విన్ కాలనీలోని ఆమె ఇంటికి పి.డబ్ల్యు-1 వెళ్లేను మరియు మృతురాలి మెడ వాచి యున్నట్లుగా కనుగొనెను. పెనుగులాటలో, ఆమె భర్త- నిందితుడు ఆమె జుట్టు పట్టుకొని గోడకు కొట్టినట్లు, మరియు ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు మృతురాలు ఆమెకు తెలియపర్చెను. తేది 04-08-2004న, పి.డబ్ల్యు-1, మృతురాలిని పురానాపూల్ లోని తన ఇంటికి తీసుకుపోయెను మరియు పి.డబ్ల్యు-12 యొక్క సమీపంలోని ఆస్తుపత్రికి తీసుకెళ్లేను, అతను ఆమెకు

చికిత్స చేసెను. మృతురాలు చికిత్సకు బాగా స్పందించుట లేనందున, మృతురాలిని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి గాని లేక ఇ.ఎన్.టి. ఆసుపత్రికి గానీ, తీసుకు వెళ్లమని పి.డబ్ల్యు-12, పి.డబ్ల్యు-1కు సలహా ఇచ్చెను. ఆప్రకారంగా, ఆమెను ఉస్మానియా ఆసుపత్రికి మరియు అక్కడి నుండి ఇ.ఎన్.టి. ఆసుపత్రికి తీసుకుపోగా, 3.50 గంటలకు మధ్యాహ్నం అక్కడ ఆమె చనిపోయెను. పి.డబ్ల్యు.1 ఇచ్చిన ఫిర్యాదు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు పూర్తైన తర్వాత, అప్పీలుదారు - నిందితునిపై ఆరోపణ పత్రం దాఖలు చేయబడింది.

3. హైదరాబాద్ పశ్చిమ మరియు దక్షిణ రంగారెడ్డి జిల్లా విద్యావంతులైన మొదటి తరగతి అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కేసును ఫైల్ చేసి, సెషన్స్ కోర్టుకు అప్పగించారు. విద్యావంతులైన ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి దానిని ఎస్.సి.నెం.575/ 2004గా నమోదు చేసి, పరిష్కారానికి రంగారెడ్డి జిల్లా 5వ అదనపు సెషన్స్ జడ్జి (ఎఫ్.టి.సి.)కి అప్పగించారు.

4. అప్పీలుదారునికి వ్యతిరేకంగా, ఐ.పి.సి. సెక్షన్ 302 క్రింద విచారణ కోర్టు ఆరోపణ రూపొందించి, చదివి వినిపించి వివరించగా, నిరపరాధినని అతను విచారణను కోరెను.

5. విచారణ క్రమంలో, పి.డబ్ల్యులు. 14 వరకు పరీక్షించబడినారు మరియు ఎగ్జిబిట్లు పి.1 నుండి పి.14 లవరకు గుర్తించబడ్డాయి. నిందితుల తరపు నుండి ఎటువంటి మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యాధారములు సేకరించబడలేదు.

6. మౌఖిక మరియు వ్రాత పూర్వక సాక్ష్యమును పరిశీలించి, ఐ.పి.సి.2వ భాగం,సెక్షన్ 304 క్రింద నేరమునకు నిందితుని, విచారణ కోర్టు, దోషిగా నిర్ధారించి, 7 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష అనుభవించవలెననియు, మరియు రూ.200/- జరిమానా చెల్లించవలెనని, చెల్లించని యెడల ఒక నెల సాధారణ జైలు శిక్షను విధించెను. దీని వలన వ్యధితుడైన అప్పీలుదారుడు ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

7. అప్పీలుదారుని, విద్యావంతుడైన న్యాయవాది అలాగే వివేకవంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అప్పీలుదారుడు శిక్షను అనుభవించినట్లు మరియు అతను విడుదలైనాడని ఈ కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు.

8. రికార్డులో ఉన్న సాక్ష్యాలను పరిశీలించిన మీదట విశిష్టతలపై కూడా, విచారణ కోర్టు యొక్క తీర్పు లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని ఈ కోర్టు అభిప్రాయపడినది రికార్డులోని సాక్ష్యములు, ప్రత్యేకించి, పి.డబ్ల్యు-1 నుండి 3లు యొక్క సాక్ష్యము, నిందితుడు, మృతురాలిని కొట్టుట మరియు వేధించుట చేసే వాడని మరియు ఆవిషయంలో పంచాయితీలు కూడా నిర్వహించబడినవని తెలియచేయును. నిందితుడు, మృతురాలిని కొట్టినాడని మరియు ఆమె మెడ పైన మరియు తల పైన గాయపర్చినాడని, ఫలితంగా మృతురాలు, తన తలను ఏ ప్రక్కకు తిప్ప లేకపోయిందని మరియు అప్పీలుదారుడు కలుగ చేసిన గాయాల కారణంగా ఆమె మరణించినదని, పి.డబ్ల్యు.లు.1 నుండి 3 మరియు 13ల యొక్క సాక్ష్యము మరింత ధృవ పరుస్తున్నది. ప్రాసిక్యూషన్ యొక్క సాక్షుల సాక్ష్యాన్ని మరియు కేసు పరిస్థితులను పరిగణించి ఐ.పి.సి. భాగం –II సెక్షన్ 304 క్రింద నేరమునకు నిందితుని సరిగానే దోషిగా పేర్కొన్నదని, ఈ కోర్టు యొక్క

అభిప్రాయము.కానీ జరిమానా శిక్షను ధృవీకరించుచూ అప్పీలు దారుడు నిందితుడు ఇంతకు ముందు అనుభవించిన కాలానికి, విచారణ కోర్టు విధించిన జైలు శిక్ష సవరించబడినది.

9. ఈ ప్రకారంగా, క్రిమినల్ అప్పీలు పాక్షికంగా అనుమతించబడింది. పర్యవసానంగా, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే అవి ముగించబడినవి.

______________________

రాజా ఎలాంగో న్యాయమూర్తి.

తేదీః సెప్టెంబర్ 23,2016